17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,22 డిశంబర్ 2023
1

## అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

### ప్రభుత్వం విప్ ముదునూరి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు.మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామంలో శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్ తో కలిసి గురువారం రూ :1 కోటి 46 లక్షల 20,వేలు రూపాయల తో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, సిసి రోడ్లు, రేవులు,రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజున గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ జరగని అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వంలో జరిగినయని అన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన రోజున రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సాంకేతికతపై పట్టు సాధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించు కొనుటకు ట్యాబ్ లను అందించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ తిరుమని నాగరాజు, రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కస్తూరి రంగ, మైల బత్తుల శ్రీను,దొంగ మురళి, చిన్నమిల్లి చంద్రశేఖర్,పాలా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు, పవన్ ఇద్దరూ సత్తు రూపాయిలే




### – డిప్యూటీ సీఎం 'కొట్టు' ధ్వజం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** వైకాపా అధినేత,రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థుల ఎంపికలో ఏవో మార్పులు, చేర్పులు చేసుకుంటే చంద్రబాబుకు ఎందుకు దురదఅని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా సత్తు రూపాయలే అనిఘాటుగా విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోగురువారంఆయన మీడియాతో మాట్లాడారు.వచ్చేఎన్నికల్లో పార్టీవిజయంకోసంరాజకీయం వ్యూహాలకు, ఎత్తుగడలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్పులు, చేర్పులుచేసుకోవడంచూసిప్రతిపక్ష తెలుగుదేశం, జనసేనకు గంగవెర్రులు ఎత్తుతున్నాయని ధ్వజమెత్తారు. పార్టీ అధ్యక్షుడిగా వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులను ఎవరిని పెట్టుకోవాలనేది జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక 13 జిల్లాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలన సౌలభ్యం కోసం 26 జిల్లాలుగా విభజించారని, దానికి అనుగుణంగానే జిల్లాలు మారుతాయి కాబట్టి అభ్యర్థుల ఎంపికలో కూడా మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సొంతంగా పోటీ చేసే సత్తా లేక బలం లేక 25 ఎమ్మెల్యే సీట్లు,రెండు ఎంపీసీట్లు కోసం చంద్రబాబు ముందు పవన్ కళ్యాణ్ మోకరిల్లాడని మండిపడ్డారు. కానీ తమ పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ మాత్రం 2024ఎన్నికల్లో 175 స్థానాలు గెలవాలని పార్టీ అధినేత అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకున్న సమాచారం ఆధారంగా మార్పులు, చేర్పులు చేపట్టారని, వాటిని తాము కూడా స్వాగతిస్తున్నామని మంత్రికొట్టు స్పష్టం చేశారు.జగన్ నాయకత్వంపై తమకు పూర్తివిశ్వాసం ఉందన్నారు. అయినా ఎన్నికల్లో అక్కడక్కడ అభ్యర్థులను మార్చడం సర్వసాధారణమైన విషయం అన్నారు. అలాగైతే చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పం ఎందుకు వచ్చాడని ఆయన ప్రశ్నించారు. అలాగే గత ఎన్నికల్లో వంగలపూడి అనిత ను పాయకరావుపేట నుంచి తీసుకువచ్చి కొవ్వూరులో ఎందుకు పోటీ చేయించారని నిలదీశారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకు వచ్చి పేద ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి మార్పులు, చేర్పులు చేసుకుంటున్నారని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు.





## అణగారిన వర్గాల నుండే నిస్వార్థ నాయకులు రావాలి

### - పేద జన నాయకత్వ సదస్సులో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయ్ కుమార్
### ఏలూరుకు చేరిన ఐక్యతా - విజయ పథం పాదయాత్ర

**ఏలూరు, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల నుండే అసలైన, నిస్వార్థ, నిజాయితీ కలిగిన స్థానిక నాయకత్వం ముందుకు రావాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,దళపతిజిఎస్ఆర్ కెఆర్‌విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. తడ నుండి తుని వరకు ఆయన చేస్తున్న ఐక్యతా ౦ విజయపథం పాదయాత్ర 2100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఏలూరులోని స్థానిక సెయింట్ జేవియర్ నగర్ ఎలిమెంటరీ పాఠశాలలో గురువారం రాత్రి రాష్ట్ర దళిత నాయకులు మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

తాను ఐదు సంవత్సరాలు ఇక్కడ జేవియర్ స్కూల్లో చదివానని,ఇప్పుడు అదే స్కూల్ గ్రౌండ్ లో ప్రసంగిస్తున్నానని సభికుల హర్షధ్వానాల మధ్య అన్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేస్తూ అనేక జిల్లాలలో అనేక సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాని, ఏలూరు జిల్లా గాని పూర్తిగా వ్యవసాయం మీదే ఆధార పడిందని పేర్కొన్నారు.

ఏలూరు అభివృద్ధిని అన్ని ప్రభుత్వాలు విస్మరించాయని, ఉన్న జూట్ మిల్లు కూడా పోయిందని, తన పాదయాత్ర అనంతరంరాష్ట్ర అభివృద్ధికి విడుదల చేసే ప్రణాళికలో ఏలూరు అభివృద్ధి అంశాన్ని చేరుస్తానని ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బహుజన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు స్వేచ్ఛ లేదని, ఉదాహరణకు ప్రభుత్వం సెంటుస్థలంఇస్తుంటే అదిఎలా సరిపోతుందని ప్రశ్నించేవారు లేరు అని ఆవేశంగా విజయ్ కుమార్ అన్నారు. అణగారిన వర్గాలలో కొందరు నాయకులుఎస్సీ,ఎస్టీచట్టానికి తూట్లు పొడుస్తూ, అగ్రవర్ణాలతో రాజీలు కుదుర్చు కొని సొంత జాతికే అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన అవిరళ కృషిని మరువరాదని విజయ్ కుమార్ అన్నారు. ఈ సభలో విజయ్ కుమార్ భార్య విజయశ్రీ, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, స్థానిక కార్పొరేటర్ మదిరి నిర్మల, అబ్ర మాస్టర్, కందుల రమేష్, రిటైర్డ్ ఐ ఆర్ఎస్ అధికారి సంజీవ్, రాష్ట్ర ఎన్నికల సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మ, శ్రీలత, డాక్టర్ గోపి, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

## అంగన్వాడీ వర్కర్స్‌కు అండగా - బండారు



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మొగల్తూరులో అంగన్వాడీ వర్కర్స్ &హెల్పర్స్ యునియన్ (సి.ఐ.టి.యు.) వారి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష పదో రోజుకి చేరుకుంది. మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు ఈ దీక్ష శిబిరంలో పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలోమాధవ నాయుడు మాట్లాడుతూ అందరూ మా అక్క, చెల్లెల్లు అని పలికే జగన్ కు పది రోజులుగా ఇంత మంది అంగన్వాడీ కార్యకర్తలు వారి సమస్యలపై పోరాడుతుంటే కనపడటం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అందరూ కలిసి సమస్యలపై పోరాడుతుంటే అంగన్వాడీ కేంద్రాలు వైసిపి కార్యకర్తలతో, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో తాళాలు బద్దలుకొట్టించడం కక్ష పూరిత చర్య అని అన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తాను అని ఎన్నికల వేళ నమ్మబలికి ఈ రోజు మాట తప్పి, మడమ తిప్పరని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును కూడా పట్టించుకోకుండా జగన్ వ్యవహరిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు, ఆయాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్ వాడీ వర్కర్లకు గ్రాడ్యుటీ అమలు చేయాలని, మిని సెంటర్స్ ను మెయిన్ సెంటర్స్ గా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు పెంచాలని, ఆఖరి వేతనంతో 50% పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్స్ ప్రమోషన్ల నిభందనలు రూపొందించాలని, ప్రమోషన్ వయస్సు 50సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వెంటనే నెరవేర్చలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

### – ఎమ్మెల్యే దూలం, ఎమ్మెల్సీ జయమంగళ





**కైకలూరు, మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు కైకలూరులోని రైల్వేస్టేషన్ రోడ్ వద్ద తన కార్యాలయం నందు జరుగుతున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు .వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన మహోత్సవం సందర్బంగా జరుగుతున్న కార్యక్రమమునకు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మరియు నాయకులతో కలసి పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి జగన్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమములో భాగంగా జరుగుతున్న రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొని జగన్ మీద అభిమానంతో స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న కార్యకర్తలు అభిమానులు పలకరిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, జడ్పిటిసి సభ్యురాలు కూరేళ్ల బేబీ, ఎంపీపీ అడవి కృష్ణ, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**కొయ్యలగూడెం, మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నందు సి ఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం జడ్పిటిసి సభ్యులు దాసరి శ్రీ లక్ష్మీ విష్ణు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నతక్కయ్య, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** సాంప్రదాయ చేతివృత్తిదారుల అభ్యున్నతే లక్ష్యంగా పిఎం విశ్వకర్మ యోజన పథకం ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు.గురువారంమండలంలోని సీతారామపురంలో గల లేసు పార్క్‌లో పిఎం విశ్వకర్మ పథకంలో భాగంగా టైలరింగ్, చేపలవేటకుఉపయోగించే నెట్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతిలాంఛనంగాప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సాంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన అందుబాటులోకి తీసుకువచ్చిందని, గురు- శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం,వాటిని దేశీయ, గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేశమని అమె అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి 5రోజులపాటు వ్యాపారాభివృద్ధిలో శిక్షణ కల్పించడంతో పాటు, శిక్షణకాలంలో రోజుకు రూ.500- లు, రవాణా ఖర్చులు నిమిత్తం మరో ఒక వేయి రూపాయలు ప్రోత్సాహకం డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. శిక్షణ అనంతరం రూ 15 వేలు విలువచేసే పనిముట్లు కిట్లను అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కళాకారులు తయారు చేసిన ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకేజింగు, మార్కెటింగ్ లకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. విశ్వకర్మ లబ్ధిదారులకు సర్టిఫికేట్లు, గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. వ్యాపారాభివృద్ధి కోసం ఎలాంటి గ్యారెంటీ లేకుండానే రూ.3 లక్షల వరకు రుణం ఇస్తామని, తొలుత రూ.1లక్ష మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దానిని సకాలంలో తిరిగి చెల్లించిన వారు మరో రూ.2 లక్షల రూపాయలు రుణానికి అర్హత పొందుతారన్నారు. దీనికి వడ్డీ కూడా చాలా తక్కువగానే ఉంటుందని అమె వివరించారు. కార్పెంటర్, పడవలు తయారీ, శిల్పి, సుత్తి వంటి పనిముట్లు తయారీ, గోల్డ్స్మిత్, రాళ్లు కొట్టే వారు, తాపీ మేస్త్రీ, చీపుర్లు తయారీ చేసేవారు, బార్బర్, ఆట వస్తువులు తయారీ చేసేవారు, టైలర్, చేపల వేటకు ఉపయోగించే నెట్లు తయారు చేసే వారితో పాటు మొత్తం 18 విభాగాలకు చెందిన వృత్తి దారులు ఈ పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులుగా కేంద్రం గుర్తించిందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. కుట్టు మిషన్ లబ్ధిదారులు 30 మంది, చేపల వేటకు ఉపయోగించే నెట్ లు తయారీ చేయు వారు 30 మంది, తాపీ మేస్త్రి పనులు చేసేవారు 30 మందికి ఈ రోజు శిక్షణ తరగతులను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టరు పి.చంద్రమౌళి, ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, ఎన్ ఎస్ బి సి సీనియర్ ఎనలిస్ట్ కె హిరణ్య, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి ఏ కృష్ణారెడ్డి, తహశీల్దారు సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపీడీవో వి కె వీరభద్రరావు, జిల్లా పరిశ్రమల శాఖ ఐపీఓ శ్రీపతి, డిపిఎం కె శ్రీనివాస్ లేస్ పార్క్ అధ్యక్షురాలు పి మహాలక్ష్మి , లేస్ పార్కు డైరెక్టర్లు, శిక్షణ తరగతులు వచ్చిన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కేంద్ర సంక్షేమ పథకాలు





### అదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం
### : బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి

**పెదపాడు,మేజర్‌న్యూస్:** ప్రధాని మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి చేరాలనే ముఖ్య ఉద్దేశంతోనే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. పెదపాడు మండలం కొణికి గ్రామంలో గురువారం పెదపాడు ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్ అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ భారత్‌సంకల్పయాత్రకార్యక్రమంలోగారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హత ఉన్న ఏఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వివక్షకు తావులేకుండా "సబ్కా సాత్ సబ్కా వికాస్" నినాదంతో 2047 లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని మోడీ గారు విశేష కృషి చేస్తున్నారని అన్నారు. పీఎం జన్ దాన్ యోజన, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రతి కుటుంబానికి ఉచిత బియ్యం పంపిణీ, పిఎం కిసాన్ యోజన కింద ఏడాదికి 6000 రూపాయలు, ఉజ్వల యోజన పథకం ద్వారా ఎల్‌పిజి ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ, పీఎం ఆవాస్ యోజన కింద ప్రతి ఇంటి నిర్మాణానికి 1,80,000 అందజేత వంటి ఎన్నో గొప్ప పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఒక కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందజేసే ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు గారపాటి చౌదరి చేతుల మీదుగా అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల గురించి ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ డి డాక్టర్ చక్రధర్, అగ్రికల్చర్ ఏవో ప్రదీప్ కుమార్, బిజెపి దెందులూరు నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకిన నవ దంపతులు
## వధువు మృతి - వరుడు సేఫ్

### – ఈ సంచలన ఘటనలో కీలకం కానున్న పోస్టుమార్టం నివేదిక





**పెనుగొండ,మేజర్ న్యూస్ :** నవ వధువు గోదారిలోకి దూకి మతదేహం లభ్యమైంది. సత్యవాణిసిద్ధాంతం బ్రిడ్జిపై నుండి గోదారిలోకి దూకిన నవ దంపతులు సంఘటనలో నవవధువు మృతదేహం లభ్యమయింది.మంగళవారం పెనుగొండ మండలం వడాలి గ్రామం ,జాంపేట చెందిన కోరాడ సత్యవాణి(19) కి ఈనెల డిసెంబర్15 తేదీన అన్నరపాడు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇరవరం మండలం మోర్త గ్రామానికి చెందిన కైలా శివరామకృష్ణ తో వివాహమైందని. డిసెంబర్ 19న మంగళవారం మధ్యాహ్నం 1గంటక రావులపాలెం సినిమాకు వెళుతున్నామని చెప్పి ద్విచక్ర వాహనంపై బయటకు వచ్చారు సిద్ధాంతం బ్రిడ్జి పైన దూకారని వరుడు ఈదుకొచ్చినట్టు చెప్తున్నారని వధువు సత్యవాణి మృతదేహం బుధవారం తెల్లవారుజామున 4 సమయంలో శవమై తేలింది, బంధువులు ఇచ్చిన పోలీసులకు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలం చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సత్యవాణి బంధువులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు , దీనిపై విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కొట్టి చంపారా, గోదారిలోకి దూకింద, పోస్టుమార్టం రిపోర్టర్ వచ్చిన సమగ్ర విచారణ తెలియల్సింది అన్నారు నరసాపురం డీఎస్పీ రవి మనోహర్ చారి , సీఐ నాగేశ్వరరావు ఎస్సై రమేష్ తెలిపారు,అమ్మమ్మ సింహాచలం తాతయ్యలు రామారావు సంరక్షణలోనే పెరిగిందని తల్లి మానసిక సమస్యతో బాధపడటంతో తండ్రి మృతిచెందరుతో ఇటీవల వివాహం సత్యవాణి కి అక్క మౌనిక బావ రాము పెళ్లి చేశారని కట్నం కింద రూ. 1,60,000 బంగారం పెట్టారని సత్యవాణి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ డిస్కనెంటిన్యూ చేసిందని కుటుంబంలో చదివించి స్తోమత లేక మధ్యలోనే చదువు ఆపిందని బంధువులు తెలిపారు,

## ముదునూరి ఆధ్వర్యంలో
## జగన్ జన్మదిన వేడుక



నర్సాపురం,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రభుత్వ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో జగన్ బర్త్ డే కేకును ప్రభుత్వం చీఫ్ విప్ ప్రసాదరాజు కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం స్థానిక సర్ అర్థర్ కాటన్ పార్కులో సచివాలయం ఉద్యోగులు ఏర్పాటు చేసిన సిఎం జగన్ జన్మదిన వేడుకలలో సిఎం జగన్ పుట్టినరోజు కేకు ను ప్రసాదరాజు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, కౌన్సిలర్స్ సిర్రా కాంతమ్మ, జిలెళ్ల దిలీప్, కేసరి గంగరాజు, వంగా కన్నా, నాయకులు చిన రెడ్డప్ప ధవేజి, వైకేయస్, బులి మాస్తాన్, బర్రె శంకర్, భూసా రపు జయప్రకాష్, దొంగ మురళీ, వల్లభుని చంద్రశేఖర్, కడలి రాంబాబు, కోటిపల్లి దొరయ్య, నక్క లక్ష్మి నారాయణ, శంకర్, అద్దంకి ఏసు తదితరులు ఉన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



**నర్సాపురం, మేజర్ న్యూస్ :**గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో తాసిల్దార్ యస్ యం పాజిల్ కి వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రెవిన్యూ డిపార్ట్మెంట్లో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం సేవలందిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.వి ఆర్ ఎ లకు ప్లే స్కేల్అమ్మలు, ఖాళీగా ఉన్న వీఆర్ఏ పోస్టులను భర్తీ చేయడం వీఆర్వో గా ప్రమోషన్ కల్పించడం ప్రభుత్వం ప్రకటించిన డి ఎ 500 రూపాయలను ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వీఆర్ఏ నాయకులు ఆర్ మాణిక్యాలరావు, వి నాగేంద్ర, కే నాగలక్ష్మి, కే భవాని,లక్ష్మి సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**నర్సాపురం,మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు. బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నర్సాపురం మండల యువజన విభాగం అధ్యక్షులు చినిమిల్లి చంద్రశేఖర్,మొగల్తూరు మండల అధ్యక్షులువేగి రాజశేఖర్, నర్సాపురం టౌన్ యూత్ అధ్యక్షులుఅర్పణ కుమార్. నరసాపురం యూత్ సభ్యులు అయితం యుగంధర్, రేఖ రాజేష్. గుబ్బల వెంకటేష్. కడలి శ్రీను. పిట్ట రామారావు,గురుజు చిన్ని, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# 8వ తరగతి పిల్లలకు టాబ్‌ల పంపిణీ

**సీఎం జగన్‌తోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు –డిప్యూటీ సీఎం**



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే మన పిల్లలకుఉజ్వలభవిష్యత్తుఉంటుందని రాష్ట్రఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో విద్యారంగం 2019 కి ముందు 2019కి తర్వాత అని చూసుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఎంతఅభివృద్ధిచేశారో తేటతెల్లమవుతుం దన్నారు. ఒకప్పుడు పేద కుటుంబాల పిల్లలు ఆత్మనూన్యత భావంతో ప్రభుత్వ బడుల్లో చదువుకో వాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. జగనన్న విద్యా కానుకతో ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారం, షూ, టై, బ్యాగు వంటివి ఉచితంగా ఇచ్చి పేదల పిల్లలు కూడా ఎంతో గర్వంగా కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ బడులకు వెళ్లే పరిస్థితులు సీఎం జగన్ తీసుకువచ్చారన్నారు. ఎనిమిదో తరగతి నుంచి ట్యాబులు అందించి బైజుస్ కంటెంట్ తో అమెరికా తో సమానంగా మన రాష్ట్రంలోనూ సర్కారీ బడుల్లో పిల్లలకు చదువులు చెప్పిస్తున్నారు అన్నారు. వేలు, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి పిల్లలను చదివించే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా నేడు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలు కానీ ట్యాబులు, ఐఎఫ్ పి లాంటివి గాని లేవన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, నాడు నేడు, ట్యాబులు పంపిణీ, ఐఎఫ్పి ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులు ద్వారా నేడు ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలు ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య, డిప్యూటీ ఈవో రవీంద్ర భారతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కర్ రావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, విజయవాడ కనకదుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దృశ్యకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శివశంకర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, ఎంపీడీవో విశ్వనాథ్, ఎంఈఓ హనుమ, జడ్.పి. హైస్కూల్ హెడ్ మాస్టర్ డీవీ వి ఎస్ఎన్ మూర్తి , నియోజకవర్గ మహిళా కన్వీనర్ తాడిపర్తి రజిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సుభాని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ లను ఉద్దేశించి చేసిన ప్రసంగం అందరినీ విశేషంగా ఆకర్షించింది. ఎనిమిదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి సీఎం జగన్




**ఏలూరు, మేజర్ న్యూస్:** జనహృదయనేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక లంకపేటలో పెరికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ వేశారు. దశ దిశ పవర్ఫుల్ సీఎంగా పేరు తెచ్చుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి భారత దేశంలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని పెరికే ఫౌండేషన్ చైర్మన్ పెరిగే వరప్రసాద రావు అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నోసీఎం జగన్ జరుపుకోవాలని ప్రార్థించారు. దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ కార్యక్రమాలు పేదలకు నేరుగా ఎకౌంట్లో మనీ ట్రాన్స్ఫర్ చేయడం చాలా ఆనందాయకమని,ఉద్దానం కిడ్నీ బాధితులకు 700 కోట్లతో వాటర్ ప్లాంట్, 500 కోట్ల రూపాయలతో ఉద్దానం మల్టీ స్పెషల్ హాస్పిటల్ నిర్మించడం భారతదేశంలోని చరిత్ర అని కొనియాడారు. ఇలాంటి మహనీయులు జగన్ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రార్థించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన "సందర్భంగా పాలకొల్లు ఎంఎంకే ఎన్ ఎంహెచ్ హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు, ట్యాబులను పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గుడాల సింహాచలం , విజయలక్ష్మి గోపి తనయుడు గుడాల సాయి బాలాజీ ,మాజీ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ , జిల్లా జే సి ఎస్ కన్వీనర్ ఖండవల్లి వాసు పాలకొల్లు మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్, స్కూల్ అసోసియేషన్ మెంబర్స్ మొదలుగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కానసానపల్లిలో ఘనంగా గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ప్రేమ తత్వమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ తోటివారితో ప్రేమానురా గాలతో జీవనం సాగిస్తే, సమాజానికి మేలుజరుగుతుందని రెవ.బి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి మండల పరిధి కనసానపల్లి గ్రామం పరిశుద్ధ పౌలు సి.ఎస్.ఐ చర్చి ప్రాంగణంలో పాస్టర్ కె.ఐజక్ జాన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె.ఐజక్ జాన్ ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో ప్రతి ఒక్కరూ తోటివారితో ప్రేమాను రాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని, క్రీస్తు అనుసరించిన మార్గంలో నడిచిన వారికి శాంతి సమాధానం కలుగుతుందని, మానవుల పాప పరిహారార్ధం క్రీస్తు ఈ లోకంలో జన్మించారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఐ.ఎన్. చంటిబాబు, ఎంఈఓ కె.ఆనంద్ కుమార్ లు పాల్గొని క్రిస్మస్ కేక్ కోసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిం చారు. క్రిస్మస్ కేక్, కొవ్వొత్తుల ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో రెవ.సి.హెచ్. శశిధర్, రెవ. సురేష్, ఐ.బి.రవి కుమార్, డి. సుజిత్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు, విశ్వాసులు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమమయుడు యేసుక్రీస్తు

**ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** యేసుక్రీస్తు ప్రేమమయుడని, మానవులను సన్మార్గంలో నడిపించడానికి తన జీవితమును మాదిరిగా ఉంచారని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినప్పుడే నిజమైన క్రిస్మస్ అని పీపీఎం పరిచర్యలు అధినేత బిషప్ జే.స్టాన్లీ థామస్ అన్నారు.భగత్ సింగ్ నగర్ లో దీనాదెబోరా పరిచర్యలు,రెవ. డాక్టర్ దీనాకుమారి నేతృత్వంలో మహిమ కరంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ జాన్(విజయవాడ) సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ యేసుక్రీస్తు భూలోకంలోని సమస్త మానవాళి రక్షణార్థం వచ్చారని,యేసుక్రీస్తు బోధనలు కులమత వర్గాలకు అతీతంగా అనుసరణీయమని, స్వీకరించి,ఆ అడుగుజాడలలో నడిచినప్పుడే నిజమైన క్రిస్మస్ కు అర్ధమని అన్నారు. బాల బాలికలచే క్రిస్మస్ ప్రత్యేక పాటలు,సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించగా,వారికి బహుమతులను అందజేశారు.క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించి అతిధుల సమక్షంలో దైవసేవకులు,దీనా దెబోరా పరిచర్యల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి,కేక్ కట్ చేశారు.అనంతరం ఐదు వందల మందికి ప్రేమవిందు,ఏరియా సేవకులందరికీ డి.డి.మినిస్ట్రీస్ తరుపున చక్కటి బైబిల్,రెండుజతల బట్టలు పట్టే బాగ్స్,కొంత ఆర్థిక సహాయం,దైవసేవకురాంద్రకు రగ్గులు అందించారు.ఈ క్రిస్మస్ వేడుకలలో వర్మ హాస్పిటల్స్ పీఆర్వో రవిశేఖర్ రెడ్డి,బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు గుత్తుల సాల్మన్ దొర,లిడియా మాధవి,ఆమిగ్రేస్ మొదటి కొనుగోలు చేయగా,ఎఫ్ఎంపిబి గోదావరి జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్ తదితరులు క్రిస్మస్ గ్రీటింగ్స్,సాక్ష్యములు తెలపగా,బ్రదర్.రాజు,రాజారావు,సంపత్ పెద్ద సంఖ్యలో దైవసేవకుల కుటుంబాలు,విశ్వాసులు,ప్రజలు పాల్గొన్నారు .నెగ్గిపూడి,వనంపల్లి గ్రామంలోనీ ఆంధ్ర ఈవాంజెలికల్ లూథరన్ చర్చ్ క్రిస్మస్ వేడుకలలో రైతు నాయకులు సత్తి వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సత్తి విష్ణుకుమార్ రెడ్డి, దళిత నాయకులు కారెం సింహాచలం, ఎంపీటీసీ పెనుగొండ లక్ష్మీమూర్తి, పాస్టర్లు విశ్వాసరావు, వడ్డీ చిట్టిబాబు,యాల డేవిడ్,థామస్, సునీల్,మురళి,సాల్మన్ దొర ఆనంద్,తదితరులు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభములు తెలిపారు.

# రెవెన్యూ శాఖలో పొరుగు సేవల ఉద్యోగాలు భర్తీ

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



**భీమవరం, మేజర్ న్యూస్:** జిల్లా రెవెన్యూ శాఖలో ఎన్నికల నిమిత్తం డేటా ఎంట్రీ ఆపరేటర్లను పొరుగు సేవల పద్ధతిలో భర్తీకి అర్హులైన ఎస్.టి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధులు నిమిత్తం మూడు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పోస్టులు భర్తీకి పొరుగు సేవలో విధానంలో నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వారై ఉండడంతో పాటు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్.టి) వారు మాత్రమే అర్హులని తెలియజేసారు.ఏదైనాగుర్తింపుపొందిన విశ్వ విద్యాలయం నుండి కంప్యూటర్ సైన్స్/ బి .టెక్ / బిసిఎ,ఎం సీ ఎ లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. లేదా గుర్తింపు పొందిన సంస్థ నుండి పీజీడీసిఎ సర్టిఫికేట్‌తో ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ పొందియున్న అర్హులైన అభ్యర్థులుఆన్‌లైన్‌ద్వారామాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హతలు, ఇతర సూచనలకు సంబంధించిన సమాచారం https://westgodavari.ap.gov.in వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుని వయస్సు 01.07.2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండి, 42 సంవత్సరాలు లోపు ఉండాలని తెలిపారు. దరఖాస్తు సమర్పణకు డిసెంబర్ 24ను చివరి తేదీగా ప్రకటించడమైనది. నెలకువేతనం రూ.18,500లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఎంపికకు విద్యా అర్హత, పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా నిర్ణయించడం జరుగుతుందన్నారు."కంప్యూటర్లు, అనుబంధిత సాఫ్ట్‌వేర్‌ల వినియోగంతోఆఫీస్ ఆటోమేషన్‌లో ప్రావీణ్యం" అనేపరీక్ష నిర్వహించబడుతుందన్నారు అధికారాన్ని ప్రభావితం చేయడానికి ప్రయత్నించిన, తప్పుడు సమాచారంతో ఏదైనా సర్టిఫికేట్‌లనుసమర్పించినఅభ్యర్థిదరఖాస్తు తిరస్కరించబడుతుందన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియామకం తర్వాత ఏవైనా లోపాలు కనిపిస్తే, ఎలాంటి నోటీసు లేకుండా వారిని తొలగించే అధికారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


## గ్రామ స్వరాజ్యం అనేది వైసిపి పాలనలో కానరాని పరిస్థితి

**<u>టీడీపీ ఇంచార్జ్ ముద్దరబోయిన</u>**



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** గ్రామ స్వరాజ్యం అనేది వైసిపి పాలనలో కానరాని పరిస్థితి ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల గ్రామంలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారేంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ పెట్టనూ పెట్టదు, అడుక్కుతిన్నివ్వదు అన్న చందంగా,రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కనీస నిధులు ఇవ్వకుండా, చివరికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా దొడ్డిదారిన తరలించి పోయిందన్నారు. ఫలితంగా గ్రామంలో ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచులు తమ పాలన కాలంలో కనీస అభివృద్ధిని కూడా చేయలేని పరిస్థితి నెలకొందని, ఇదేం అని అడిగితే కనీస స్పందన కూడా ఉండడం లేదన్నారు. నూజివీడు అభివృద్ధి తమ ధ్యేయం అని చెప్పుకునే అధికార పార్టీ నాయకులు, అసెంబ్లీలో దీనిపై కనీసం మాట్లాడలేదంటే నూజివీడు అభివృద్ధిపై వారు ఏమి స్పందిస్తున్నారో అర్థమవుతుం దన్నారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానన్న జగన్ మాట తప్పి, మడమ తిప్పడంతో నాలుగేళ్లుగా నోటిఫికేషన్ విడుదలలో చేసిన జాప్యంతో,50 వేల మందికి పైగా అభ్యర్థులు వయోపరిమితి కోల్పోయారన్నారు. ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగంపై ఆశపెట్టుకున్న అనేకమంది యువకులకు జగన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేసిందనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కూరాకుల సాంబశివ ప్రగతి రావు, గ్రామ మాజీ సర్పంచ్ మురళి, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోళ్ళ రాజు, నాయకులు మసిముక్క గంగరాజు, పామర్తి శ్రీనివాసరావు, గంప పంగడీశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు దుస్తులు పంపిణి



**తాడేపల్లిగూడెం/పెంటపాడు మేజర్ న్యూస్:** విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయటం అభినందనీయమని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే.శాస్త్రి కొనియాడారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యా సంస్థలోని ప్రయత్నం క్లబ్ సౌజన్యంతో పట్టణంలోని కోడె వెంకట్రావు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మాగంటి అన్నపూర్ణమ్మ ఉన్నత పాఠశాల, పెంటపాడులోని జడ్పి ఉన్నత పాఠశాల, పోస్ట్ బేసిక్, ఎస్టీవీఎన్ పాఠశాల, కె.పెంటపాడులోని జడ్పి ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ లు శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించటం గొప్ప విషయమని, భవిష్యత్తులోనూ ఇదే పంథాతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఇంటర్ మార్కులతోపాటు జె.ఈ.ఈ ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకులు సాధిస్తే దేశవ్యాప్తంగా ఉన్న నిట్ విద్యా సంస్థల్లో సీట్లు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పెనుమంట్ర హై స్కూల్ సెంటర్ నందు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, జగనన్న పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున సంబరాలు జరిపారు, ఈ సందర్భంగా తేతలి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు, వృద్ధులకు, బ్రెడ్ ప్యాకెట్లు ఫ్రూట్స్, జ్యూస్ ప్యాకెట్లు అందించారు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచారు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి వెలగల వెంకటరమణ( మిస్సమ్మ), ఎం పి టి సి గండి రాము, ఎన్. రామిరెడ్డి, కె.మోహన్ రెడ్డి, టి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గండి శ్రీనివాసరావు, కొవ్వూరి చిన్నారెడ్డి, చిరంజీవి రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, జంపన శ్రీనివాసరాజు, ద్వారంపూడి సత్తి, ఇందుకూరి చిరు, కిరణ్ , ఎన్ గోపిరెడ్డి, జోగి గోపాలకృష్ణ, అంగర నాగరాజు, సురగాల రవి, వార్డు మెంబర్ దానయ్య, దొంగ నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ముదునూరి



**మొగల్తూరు, మేజర్ న్యూస్:**సాంకేతికతను పెంచేందుకు విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌ల పంపిణీ చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.నరసాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 8,వతరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగల్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొగల్తూరు, ముత్యాలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సర్కారు బడులలో విద్యను సాంకేతికీకరణ బాట పట్టించడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యార్థులు కిందిస్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందు చూపుతో ట్యాబ్‌లను అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాలిక ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే గత ఏడాది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంతో విలువైన బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్ లను ఉచితముగా అందించిన జగన్ ప్రభుత్వం ఈ ఏడాది కూడా ట్యాబ్‌లను అందించి వారి అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.నరసాపురం నియోజకవర్గంలో 1986 మంది విద్యార్థులకు కోటి 78 లక్షల విలువ గల ట్యాబ్ లను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు.

ఒక్కొక్క విద్యార్థికి అందించిన ట్యాబ్ విలువ రూ:33, వేలు విలువ చేస్తాయి అన్నారు.విద్యా విధానంలో సామూహికమైన మార్పులను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మంచి పరిపాలన అందిస్తున్నారని ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ వేణుమాధవరెడ్డి ,జడ్పిటిసి తిరుమని బాబ్జి సర్పంచ్ పడవల మేరీ , ఎంపీటీసీ అయితం ధనలక్ష్మి,సొసైటీఅధ్యక్షులుమోటిపల్లి రాంబాస్కరరావు, బోనంలక్ష్మణరావు,బోనం నరసింహా రావు, ఎంఈఓ1, పుష్పరాజ్యం, ఎంఈఓ 2,శామ్యూల్ జాన్, మొగల్తూరు ,ముత్యాలపల్లి స్కూల్ ల ప్రధానోపాధ్యాయులు వర్ధమాని రవి సర్కార్, పి రామరాజు, ఉపాధ్యాయులు, స్కూలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**– ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు**

**ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ**





**కైకలూరు,మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు కైకలూరులోని రైల్వేస్టేషన్ రోడ్ వద్ద తనకార్యాలయం నందు జరుగుతున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు .వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన మహోత్సవం సందర్భంగాజరుగుతున్న కార్యక్రమమునకు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మరియు నాయకులతో కలసి పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి జగన్‌కి హృదయపూర్వకజన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్ర మములో భాగంగా జరుగుతున్న రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొని జగన్ మీద అభిమానంతో స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నకార్యకర్తలుఅభిమానులుపలకరిస్తూ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, జడ్పిటిసి సభ్యురాలు కూరేళ్ల బేబీ, ఎంపీపీ అడవి కృష్ణ, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు